

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 29 ఏప్రిల్ 2024 11 పేజీలు


# కాంగ్రెస్ డ్రామాలకు ...
# ప్రజలు మోసపోరు

సూర్య, హుజురాబాద్

- బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు చుట్టపు చూపు నేతలు
- అంబేద్కర్‌ను ఓడించిన కాంగ్రెస్ ఆ పేరెలా మాట్లాడుతారు..?
- బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

2 లో..



# రేవంత్ రెడ్డివి చిల్లర మాటలు..!
# ఉద్దెర పనులు..!!

సూర్య, వేములవాడ



- తెలంగాణ పుట్టుకను మోడీ అవమానించారు
- రాష్ట్రానికి కాపలాదారిగా ఉండేది గులాబీ పార్టీ
- కాంగ్రెస్ బిజెపిలది కరీంనగర్ లో మ్యాచ్ ఫిక్సింగ్
- వేములవాడ బూత్ కమిటీ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

2 లో..



## పశు,పక్షుల దాహం తీర్చేందుకు
# మన వంతు సహాయం అందించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



సూర్య సిరిసిల్ల టౌన్

పశువులు,పక్షుల దాహం తీర్చేందుకు మనవంతు సహకారం అంది ంచాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. వేసవి కాలం ఉష్ణోగ్రతలు పెరుగు తున్న నేపథ్యంలో మూగజీవాలు చుక్క నీటి కోసం మైళ్ళ దూరం ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోతు న్నాయని, పక్షి జాతు ల్లో కొన్ని అంతరించిపో వడానికి వేసవి ఒక కారణమని అధ్యయ నాలు వెల్లడిస్తున్నాయని,ఇలాంటి పరిస్థితుల్లో పక్షులు, పశువుల దాహం తీర్చడానికి మన వంతు సహకారం మనమంతా చేయాలని, మన ఇంటి ప్రాంగణంలో గిన్నెలో నీళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల,పక్షుల సంర క్షణకు కావాల్సిన ఆహారం నీళ్లు షెల్టర్ ఇతర వైద్య సహకారం అందించేందుకు చర్యలు (మిగతా 2లో)

# నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29 న చివరి గడువు

**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



సూర్య కరీంనగర్ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎంపీగా పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేసిన వారు ఉపసంహరణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు సోమవారం వరకే గడువు ఉందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్ణీత నమూనా 5లో కలెక్టరేట్లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని పేర్కొన్నారు. మూడు గంటల తర్వాత నామినేషన్ల (మిగతా 2లో)



## గ్రాండ్ హొటల్లో ఖరీదైన
# "కలుషిత ఆహారం"

- రుచికి ప్రాధాన్యం.. శుచి శుభ్రతకు తిలోధకం
- పురుగులు పట్టిన బియ్యం.. కాలం చెల్లిన మసాలాలు
- అధికారులు తనిఖీ చేస్తే కానీ వెల్లడి కానీ బాగోతం
- జగిత్యాలలో ఓ రెస్టారెంట్ నిర్వాకం

సూర్య జగిత్యాల

ఆ హొటల్ ముందు నుండి వెళితే కమ్మని బిర్యాని సువాసన రమ్మని ఆహ్వానిస్తున్నట్టు ఉంటుంది. మంచూరియా రుచి మధురానుభూతిని మిగిల్చేలా ఉంటుంది. ఈ హొట ల్లో వండిన మాంసాహారం తినని జీవితం వృధా అనిపి స్తుంది. షడ్రుచులలో చేదును మినహాయించి ఐదు రుచుల మిలితమైన శాఖాహారం నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా నోరు ఊరిస్తూ ఉంటాయి. వెలిగి వెలగని తక్కువ వెలు తురులో లైట్లు, సన్నని మ్యూజిక్, చల్లటి ఏసీ వాతా వరణం, ఫైవ్ స్టార్ హొటల్లో క్యాండిల్ డిన్నర్ చేస్తున్న అనుభూతిని మిగులుస్తాయి. ఖరీదైన డ్రెస్ కోడ్ తో వెయిటర్లు వినయంగా టేబుల్ వద్దకు వచ్చి "సార్" అని సంబో ధిస్తూ ఆర్డర్ తీసుకుని వెళ్లి కోరిన ఆహార (మిగతా 2లో)



# కాంగ్రెస్ డ్రామాలకు.... ప్రజలు మోసపోరు

**సూర్య, హుజురాబాద్**

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆచరణ కు సాధ్యం కానీ అనేక వాగ్దానాలు చేసి కొద్ది శాతం ఓట్ల తేడాతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వాటిని అమలు చేయలేక కొత్త డ్రామాలు మొదలు పెట్టిందని, ప్రజలు కాంగ్రెస్ డ్రామాలకు మోసపోరని కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ, గాంధీ నగర్ లో ఇంటింటి బిజెపి కార్యక్రమంలో భాగంగా ఎంపీ బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పట్ల వ్యతిరేకతతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారెంటీల పేరుతో అనేక అనేక హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేసే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేక బిజెపిపై విష ప్రచారం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలల ప్రభుత్వ కాలంలోనే ప్రజల వ్యతిరేకతను మూట కట్టుకుందని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు అసంతృప్తితో ఉండడం వల్ల దానిని అధిగమించడం కోసం బిజెపి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, లేనిపోని తప్పుడు ప్రచారాలను చేస్తుందని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కాంగ్రెస్ ఎంతకైనా దిగజారుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సైతం బిజెపికి మద్దతిస్తున్నారని, దాంతో ఆ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని అన్నారు. అంబేద్కర్ పై పోటీ పెట్టి ఆయనను ఓడించిన కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ పేరును ఎలా మాట్లాడుతారని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన వ్యక్తులను దేశ అత్యున్నత పదవులకు పోటీ పెడితే ఓడించడానికి ప్రయత్నించిన కాంగ్రెస్ ఇప్పుడు వారిపట్ల ప్రేమ ఉన్నట్లు మాట్లాడడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ పార్టీనీ ఆంగ్లయుడైన ఏవో హ్యూమ్ స్థాపించాడని, విదేశీయులు స్థాపించిన పార్టీని విదేశీ పార్టీ అనకుండా ఏమంటారు అని అన్నారు. గాంధీయవాది అయిన వాజ్ పేయ్ బిజెపినీ స్థాపించడం వల్ల అది స్వదేశీ పార్టీ అని ఆయన అన్నారు.

**వారు చుట్టపు చూపు నేతలు....**

కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో నిలుచున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు రాజేంద్ర రావు, వినోద్ కుమార్ లు చుట్టపు చూపు నేతలని, నేను పక్కా లోకల్ వాడినని బండి సంజయ్ అన్నారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన వినోద్ కుమార్ తన అభివృద్ధిని ఎందుకు చెప్పుకోలేకపోయాడని ఆయన ప్రశ్నించారు. కేవలం తన వ్యాపారాలు కోసమే ఆయన ఎన్నికల్లో నిలిచి ఉంటాడని అన్నారు. ఐదు సంవత్సరాల పాటు కరీంనగర్ తో పాటు రాష్ట్రంలోని అనేక సమస్యల పరిష్కారం కోసం జైలుకు వెళ్లిన వ్యక్తిని నేను అని అన్నారు. ఎన్నో సమస్యలపై ధర్నాలు, పాదయాత్రలు చేసిన బండి సంజయ్ చరిత్ర ప్రజలకు తెలుసని అన్నారు. వినోద్ కుమార్ ప్రజా సమస్యలపై లేఖలు రాశానని చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లను బిజెపి వ్యతిరేకించింది తప్ప బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చే రిజర్వేషన్లు కాదని అన్నారు. దళితులను వ్యాపారవేత్తలుగా మార్చాలని ప్రయత్నం చేసిన పార్టీ బిజెపి అని, 2020లో 59 వేల కోట్ల బడ్జెట్ వారికోసం మోడీ కేటాయించారని అన్నారు. జిన్నా సూచనలతో నడుస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎందుకు ప్రశ్నించారని అన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ లు పేద ప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పరిపాలన చేతకాక 6 గ్యారంటీల అమలు చేతకాక ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతున్నారని అన్నారు. బిజెపి నాయకులు మోడీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు తప్ప వేరే ఒకరిది కాదని, మూడోసారి ప్రధానిగా మోడీ అవుతారని, ప్రజలు తనకు ఎక్కడకు వెళ్లినా చెబుతున్నారని అన్నారు. 6 గ్యారంటీలు అమలుపరిస్తే తాను పోటీ నుండి తప్పుకుంటానని ప్రకటించినప్పటికీ ధైర్యం లేని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు ఒక్క మాట మాట్లాడడం లేదని ఆయన అన్నారు. ప్రజల వ్యతిరేకతను దాటి వెయ్యడానికి బిజెపిపై విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అంతిమ విజయం బిజెపి దేనని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు గంగిశెట్టి రాజు, బొరగాల సారయ్య, తూర్పాటి రాజు, శశిధర్, ప్రభాకర్, యాల సంజీవరెడ్డి, బింగి కరుణాకర్, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, వొడ్నాల విజయ్, అంకతి వాసు, పోతుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డివి చిల్లర మాటలు...! ఉద్దెర పనులు....!!

**సూర్య, వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వి చిల్లర మాటలు...ఉద్దెర పనులు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఎద్దేవా చేశా%తీబఎ%రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని మహారాజ ఫంక్షన్ హాల్ లో ఆదివారం వేములవాడ నియోజకవర్గం బూత్ కమిటీల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే జూన్ మాసంలో హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న గడువు అయిపోతుండగా హైదరాబాదును ఎవడైనా తలకు మాసినోడు కేంద్రప్రాంత బాధితంగా ప్రకటిద్దామని ఆలోచన చేస్తే దానిని అడ్డుకునే శక్తి ఒక గులాబీ పార్టీకే ఉందని అన్నారు. ఇక దేశంలో 400 సీట్లు గెలిపిస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేసి రిజర్వేషన్లు కూడా ఎత్తివేస్తామని బిజెపి నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని ల్,ఇలాంటి వాటిని అడ్డుకునే శక్తి కూడా మనకే ఉందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు తెలిసిన నాయకుడు వినోద్ కుమార్ పార్లమెంటులో ఉంటే మన సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఇక 100 రోజుల్లో చోటే భాయ్, 2014 నుండి బడే బాయ్ ఇద్దరు కూడా ప్రజలను మోసం చేశారన్నారు. 2022 కల్లా రైతుల ఆదాయం డబుల్ చేస్తానని చెప్పి కష్టాలను మాత్రం డబుల్ చేసిందని బిజెపి సర్కారును దుయ్యబట్టారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, దేశంలో బుల్లెట్ రైలు తెస్తారని చెప్పిన నాయకుడు మోదీ మన కొత్తపల్లి మనోహరాబాద్ ను రైల్వే లైన్ కూడా పూర్తి చేయలేకపోయారని అన్నారు. ఐదు ట్రిలియన్ డాలర్ల స్థాయికి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేస్తానని చెప్పిన నాయకుడి తీరుతో రూపాయి విలువ పాతాళంలోకి వెళ్ళగా అప్పులు ఆకాశాన్ని అంటాయని విమర్శించారు. యువతలో మతవిద్వేషాల విషం నింపి ఇదే పని అన్నట్లుగా తప్పుదోవ పట్టిస్తున్నాడని బిజెపి ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు.

**రాముడు మంచి పని చేసే వాళ్ళనే గెలిపించుకోమన్నాడు.**

శ్రీరాముడు అందరివాడని, ఆయన ఎమ్మెల్యే ,ఎంపీ కాదని చమత్కరించారు. రాముడు మంచి వాడని, మర్యాద రామన్న లంగలు దొంగలకు కాకుండా మంచి పని చేసే వాళ్లకు మాత్రమే అధికారం ఇవ్వాలని చెప్పాడన్నారు. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ దేశం కోసం, ధర్మం కోసం అని మాట్లాడుతాడని, ఐదు పైసల పని కూడా చేయలేదని ఎద్దేవా చేశారు. వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, ఇల్లందకుంట సీతారామస్వామి,సిరిసిల్ల మార్కండేయ ఆలయాలకు ఒక రూపాయి అయినా కేంద్రం నుండి తెచ్చావా అని ప్రశ్నించారు. 2014 నుండి 19 వరకు వినోద్ కుమార్ పనిచేశారని, 2019 నుండి ఇప్పటిదాకా బండి సంజయ్ ఇదే బిజెపి పరిపాలనలో ఎంపీగా ఉన్నారని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎవరిని నిధులు తెచ్చారో చర్చకు సిద్ధమా అని కేటీఆర్ సవాల్ విసిరారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్ బిజెపిలది మ్యాచ్ ఫిక్సింగ్ అని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిని తిప్పాపూర్ బస్టాండ్ వద్ద కండువా తీసి నిలబెడితే ఎవరు గుర్తుపట్టక పోగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా గుర్తుపట్టరని ఎద్దేవా చేశారు. నిజానికి కరీంనగర్ జీవన్ రెడ్డి లేదా ప్రవీణ్ రెడ్డి లాంటి నాయకుల పోటీ చేయాల్సి ఉండేదని,వీరిద్దరైతే పోటీ ఇస్తారని సీఎం రేవంత్ రెడ్డి బండి



సంజయ్ లు డమ్మీ అభ్యర్థులను ఎంపిక చేశారని అన్నారు.చెప్పి ఇప్పించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. గ్రామం నుండి మొదలుకొని పట్టణాల వరకు టిఆర్ఎస్ పార్టీకి ఉన్న శక్తి, క్యాడర్ జాతీయ పార్టీలైన బిజెపి కాంగ్రెస్లకు లేదని కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్ అన్నారు. కేవలం 1.8% ఓట్లతో మాత్రమే అధికారం కోల్పోయామని కానీ మనం కోల్పోయింది అధికారం కాదని ప్రజాసేవ చేసే అవకాశాన్ని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్రానికి గులాబీ జెండా అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, ఎన్నికల నియోజకవర్గం ఇన్చార్జి ప్రవీణ్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తుల ఉమా, కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్,సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి,జగిత్యాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, ఎంపీపీ వజ్రమ్మ, గంగం సరూప రాణి,రేణుక, చంద్రయ్య గౌడ్,జడ్పీటీసీలు మ్యాకల రవి,నాగం భూమయ్య,సెస్ డైరెక్టర్లు హరిచరణ్ రావు,ఆకుల దేవరాజం,ఆకుల గంగారం, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య,మేకల ఎల్లయ్య,సత్తిరెడ్డి,క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# గ్రాండ్ హొటల్లో ఖరీదైన "కలుషిత ఆహారం"

(మొదటి పేజి తరువాయి)

పదార్థాలను నిమిషాల్లో తెచ్చి పెడుతుంటారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోనే ఖరీదైన హొటల్లలో ఒకటిగా పేరున్న ఆ హొటల్లో అసలు రంగు ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీతో బయటపడింది. కళ్ళకు కనపడేవి నిజం కాదు అనే సామెతను హొటల్ నిర్వాహకులు నిజం చేశారు. దీంతో హొటల్ కిచెన్ మినహాయించి మిగతా అంతా ఖరీదైనట్లు కస్టమర్ భ్రమ పడేలా నిర్వాహకులు ఏర్పాటు చేసి కష్టమర్ల పట్ల నయ వంచనకు పాల్పడుతున్నారు. జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డు ను ఆనుకొని సాయిబాబా గుడి సమీపంలో సుమారు మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఈ హొటల్లో పట్టణ ప్రజలు, వైద్యులు, ప్రముఖులు, ఇతర రంగాలకు చెందినవారు, బర్త్ డే సెలబ్రేషన్లు, వివాహ వార్షికోత్సవాలు, ఆయా సంస్థల సమావేశాలు, వార్షికోత్సవాలు చేస్తుంటారు. వారి కోసం అన్ని ఏర్పాట్లు చేసే హొటల్ నిర్వాహకులు మాత్రం రుచినే చూస్తున్నారు కానీ శుచి, శుభ్రత, నాణ్యత పాటించటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా ఈ హొటల్లో అన్నింటికీ అధిక ధరలు వసూలు చేస్తున్నప్పటికీ కస్టమర్లు వాటిని పట్టించుకోకుండా కుటుంబంతో వారాంతపు సెలవులు, ప్రత్యేక రోజులు ఇక్కడ గడపడానికి వస్తుంటారు. అయితే హొటల్ నిర్వాహకులు "మేడిపండు" చందంగా వ్యవహరిస్తూ బయటకు చూడడానికి ఖరీదైన ఏర్పాటు చేస్తున్నప్పటికీ కిచెన్లో మాత్రం కాలం చెల్లిన మసాలాలు, పురుగులు పట్టిన బియ్యం, పప్పులతో ఆహార పదార్థాలు వండి సప్లై చేస్తున్నారు. ఇవేమీ తెలియని ప్రజలు వాటిని ఆరగించి వెళ్తున్నారు. తర్వాత ఏమైనా ఆరోగ్య పరమైన ఇబ్బందులు తలెత్తినా ఖరీదైన హొటల్ భోజనంతో కాక పోవచ్చు, ఇంకా ఏమైనా ఎఫెక్ట్ అయి ఉంటుందని ఎవరికి వారు సర్ది చెప్పుకుంటున్నారు కానీ హొటల్ పై ఫిర్యాదుల వరకు వెళ్లలేదని వాదన వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో గత శుక్రవారం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అనూష ఆకస్మికంగా తనిఖీ చేసి హొటల్ అసలు రంగు బయటపెట్టేసరికి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఇన్ని రోజులు తాము ఆస్వాదించిన రుచుల వెనుక ఇంతటి దారుణాలు జరుగుతున్నాయా అని జంకుతున్నారు.

**త్రాగునీటిని కూడా కొనుగోలు చేయాల్సిందే**

నిబంధనల ప్రకారం హొటల్లో కస్టమర్లకు కనీస వసతులు కల్పించడంలో ముఖ్యంగా స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన హొటల్ నిర్వాహకులు త్రాగు నీటిని కస్టమర్లతో కొనిపించి వాటికి కూడా బిల్లులు వసూలు చేస్తున్నారు. అవి కూడా కస్టమర్ కోరిన బ్రాండ్ వాటర్ కాకుండా హొటల్ నిర్వాహకులకు గిట్టుబాటు అయ్యే బ్రాండ్ వాటర్ అందిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొత్త బస్టాండ్ సమీపంలోని మ్యూజిక్ అని అర్థం వచ్చే పేరు ఉన్న ఓ రెస్టారెంట్ లో కూడా కస్టమర్లతో బలవంతంగా తాగునీటిని కొనుగోలు చేపిస్తారని ఆరోపణలు ఉన్నాయి.

**రెస్టారెంట్లపై కొరవడిన పర్యవేక్షణ**

జిల్లాలో రెస్టారెంట్లపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని దీంతో నిర్వాహకులు ఇష్టా రాజ్యంగా ఆహార పదార్థాలు వండి కస్టమర్ల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కుళ్ళిన మాంసాహారాన్ని సైతం నీటితో కడిగి మసాలాలు దట్టించి వండితే కస్టమర్లు ఏమాత్రం గుర్తించరని, అధికారులు కూడా పట్టించుకోరని ధీమాతో రెస్టారెంట్ల నిర్వాహకులు తాము ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని రెస్టారెంట్లలో అయితే మృతి చెందిన కోళ్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటితో కమ్మని బిర్యాని తయారు చేస్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు జిల్లా ప్రజల అంచనాలను తారు మారు కాకుండా రెస్టారెంట్లలో రుచితో పాటు శుచి, శుభ్రత, నాణ్యత, కనీస వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# నామినేషన్ల ఉపసంహారణకు ఈ నెల 29 న చివరి గడువు

(మొదటి పేజి తరువాయి)

ఉపసంహారణకు వచ్చే దరఖాస్తులను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఎవరైనా నామినేషన్ల ఉపసంహారణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఉదయం 10:30 గంటల నుంచి మూడు గంటల లోపే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పశు,పక్షుల దాహం తీర్చేందుకు మన వంతు సహాయం అందించాలి

(మొదటి పేజి తరువాయి)

తీసుకుంటున్నామని,అదేవిధంగా పశువుల సంక్షేమ సంస్థలు,పక్షుల ప్రేమికులు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరు ఇంటి వద్ద గిన్నెలో నీళ్లు పెట్టడం వల్ల కొంత దాహార్తిని తీర్చగలుగుతామని అన్నారు.

# మోడీ నాయకత్వాన్ని బలపరచాలి

**సూర్య -కోరుట్ల**

కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరిస్తూ మళ్లీ కేంద్రంలో మోడీ నాయకత్వంలో సర్కారు ఏర్పాటు చేయాలని ఆదివారం కోరుట్ల పట్టణం 32వ వార్డులో బీజేపీ గర్ గర్ బీజేపీ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో లో భాగంగా పట్టణంలోని నీకాలేజీ గ్రౌండ్, హనుమాన్ దేవాలయం నుండి బీజేపీ కోరుట్ల పట్టణ ఇన్చార్జి వడ్డేపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక శక్తి కేంద్రం ఇన్చార్జి ఇట్యల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ,ఇందురు ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన అభివృద్ధి, కేంద్ర పథకాలు హర్ గర్ జల్, గారిబ్ కళ్యాణ్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, సిఏఏ,ఎన్ఆర్సి యూనిఫామ్ సివిల్ కోడ్, అయోధ్య శ్రీ రామ మందిర నిర్మాణం, పసుపు



బోర్డు ఏర్పాటు, ప్రపంచంలో 5 వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నీ నిలపడం గురించి వివరిస్తూ మూడవ సారి ప్రధానిగా నరేంద్ర మోడీ నాయకత్వం బలపర్చాలని, కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి ఈ సారి 400 ఎంపీ సీట్లు అందించాలని అందులో మన ఇంధురును మొదటిగా నిలపాలని ప్రజలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, రాష్ట్ర ఓ బి సి మొర్చ ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఇట్యల నవీన్ కుమార్, కౌన్సిలర్ మడవేని నరేష్, శక్తి కేంద్రం ఇన్చార్జిలు తునికి భాస్కర్, గుద్దేటి రాజేందర్, ఎర్ర రాజేందర్, మల్క ఆంజనేయులు, కిసాన్ మోర్చ అధ్యక్షులు ఎల్లల నారాయణ రెడ్డి, బిజేవైఎం అధ్యక్షులు కలల సాయి చందు, ఓబీసీ మోర్చ అధ్యక్షులు గంధ్ర వెంకటేష్, మైనారిటీ మోర్చ అధ్యక్షులు అర్షాద్ (అమ్ము), మహిళ మోర్చ నాయకురాలు మిట్టపెల్లి మాధురి, చెట్పల్లి ఓం ప్రకాష్, నల్ల రాజేందర్, బూత్ అధ్యక్షులు ఎంఎస్అక్మల్, చిట్యాల రాజేందర్, జప నరేష్, వాసాల నరేష్, యేళ్ళ ప్రణయ్, కునరపు ధర్మరాజు, తోపరపు గంగ నర్సయ్య, ఆర్మూరి లక్ష్మణ్, గంధ్ర రాహుల్, ఆకుల ప్రేమ్, సల్ల నవీన్, సతీష్, సాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చల ప్రతిష్ట మహోత్సవం

**సూర్య-కోరుట్ల**



పట్టణంలోని సాయిరాం పుర కాలనీలోని భక్తఆంజనేయ స్వామి దేవాల యం లో సీతా రామచ ంద్ర, పంచముఖ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల చల ప్రతిష్ట మహోత్సవం ఆదివారం నాడు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిపారు . ఈ కార్యక్రమం లో భాగంగా పుణ్యాహవాచనం, గౌరి, గణపతి పూజ, సర్వతో భద్ర మండల, యోగిని, వాస్తు, నవగ్రహ, కలష స్థాపన మరియు జల, పుష్ప, దాన్య, శయ్యాధి వాసలు అదేవిదంగా స్థాపిత దేవతా హొమాలు,సీతా రాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కమీటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ కమీటీ సభ్యులు దురిశెట్టి సత్య నారాయణ, ప్రశాంత్, కిరణ్ కంచె కుమార స్వామి, విలాసాగర్ రవి, పెడిమల్ల రాజు, నడిగడ్డ రాజు, మనోహర చారీ, రాజేంద్ర ప్రసాద్, ప్రభు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ముఖ్య కార్యకర్తల సమావేశం

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండల బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం లక్ష్మీనరసింహస్వామి ఆలయం దగ్గర మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి రఘువీర్ సింగ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొప్పుల ఈశ్వర్ కు ఎనలేని అభిమానులు ఉన్నారు ఈసారి తప్పకుండా లక్ష యాభై వేల ఓట్ల పైచిలుకు ఓట్లతో ముందంజలో ఉంటారని సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఇంటింటికి అందిన ఫలాలు అలాగే కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి పైన రైతులు కార్మికులు ఆటోడ్రైవర్లు విపరీతమైన ఆగ్రహంతో ఉన్నారు. మూడు నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు ఈసారి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖాయం అని తెలియజేస్తూ అలాగే ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ఒక సైనికునిలా పనిచేస్తూ గెలుపులో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్ ఎంపీపీ కూనమల్ల లక్ష్మి లింగయ్య ఫ్యాక్స్ చైర్మన్లు గోలి రత్నాకర్ , గూడా రామ్ రెడ్డి ఏలేటి కృష్ణారెడ్డి ఎంపీటీసీ గాజుల మల్లేశం కోఆప్షన్ సభ్యులు ఎం డి రియాజ్ పత్తిపాక వెంకటేష్



మోకానపల్లి రాజమ్మ బీసీ సెల్ అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్ చింతల తిరుపతి యువత అధ్యక్షులు బిడారి తిరుపతి రామగిరి మల్లేశం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల సురేష్ చొప్పదండి భుచ్చిలింగయ్య , అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు నాయకులు మహిళా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో 250 మంది పాల్గొన్నారు.

## మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

**- జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**



మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 21 , 22 వార్డులలో పార్లమెంట్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డి కి మద్దతు గా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షల వరకు పెంపుగాని, ఉచిత విద్యుత్ బిల్లులు కానీ, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేసిందన్నారు. అదేవిధంగా పార్లమెం టు ఎన్నికల తర్వాత పేదలకు ఇల్లు నిర్మించుకోవ డానికి ఆరు లక్షల రూపాయలు అందిస్తామని, మహాలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామన్నారు.

## 18 వార్డులో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 18వ వార్డు లో ఆదివారం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 18 వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని భారీ మేజారిటీతో గెలిపించాలని విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కోరారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు చిట్ల అంజయ్య ,గౌతమ్ రెడ్డి ,సత్తిరెడ్డి, విశ్వ ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై ప్రజలకుఅవగాహన



**సూర్య- కోరుట్ల**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి భీమ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆదివారం పట్టణం లోని పోలింగ్ కేంద్రాల లో ఓటుహక్కు పై అవగాహన మరియు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి అందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ప్రజలకుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కళాకారులు,మహిపాల్, రాజేందర్,ప్రవీణ్ , అశోక్, రమేష్ ,సురేష్, ప్రకాష్, పోచయ్య ,రాజకుమా,రాజేశ్వరి రమ్య పాల్గొన్నారు.

## క్యాంపస్ డ్రైవ్ కు విశేష స్పందన

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణో దయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం క్యాంపస్ డ్రైవ్ ను ఆదివా రం నిర్వహించారు. ఈ డ్రైవ్ కు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది.ఈ క్యాంపస్ డ్రైవ్ లో 92 మంది విద్యార్థులు హాజరు అయినారు . దీనిలో 30 మంది ఇంటర్వ్యూ సెలెక్ట్ అయ్యారు. సోమవారం వీరికి హైదరాబాదులో ఫైనల్ రౌండ్ ఇంటర్వ్యూ జరుగుతుంది.ఆ తర్వాత అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుంది అని కళాశాల కరస్పాండెంట్ పోతన ప్రవీణ్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేస్తేనే ఉన్నత స్థానాలకు వెళ్తారని అన్నారు. ఇంటర్వ్యూ హెచ్ఆర్ వినయ్ కుమార్ కుమార్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ఈ అవకాశాన్ని కల్పిస్తున్నటువంటి శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ లను అభినందించారు , ప్రతి ఒక్క కళాశాల వారు తమ కళాశాల విద్యార్థులకు మాత్రమే ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తారు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు పట్టణ పరిసర ప్రాంతాల అందరికీ నిర్వహించడం చాలా అభినందించ వలసిన అవసరము ఉందని చెప్పారు. ఇప్పటివరకు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో దాదాపు 12సార్లు ప్లేస్మెంట్ డ్రైవ్ చేయడం జరిగింది , 400 నుండి 450 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాము అని కళాశాల ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్ తెలిపారు.

## చర్చిల్లో ఎమ్మెల్యే ప్రార్థనలు



**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని మిషన్ కౌంపౌండ్ సి ఎస్ ఐ వెస్లీ చర్చ్ లో ఆదివారం ప్రార్థనల్లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాంపౌండ్ లో మిషనరీలు ద్వారా సేవలందించిన వారిని గుర్తు చేసుకున్నారు. వారితో తన కుటుంబానికి ఉన్న అను బంధాన్ని వివరించారు. ఇటీవల తన తండ్రి సీనియర్ న్యాయవాది హనుమంతరావు మృతి చెందగా, వారి కోసం ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన ధరూర్ క్యాంపు క్రిస్ట్ చర్చ్, గోవింద్ పల్లి ఏసురక్తం చర్చి, టి ఆర్ నగర్ చర్చి లలో యేసు ప్రభువును దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారి వెంట మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపురెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు కూతురు రాజేష్ ,కోలగాని ప్రేమలత సత్యం, వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు, కుసరీ అనిల్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, నాయకులు బాలే శంకర్, మహేష్ ,విద్యాసాగర్,గిరి,శరత్ రావు,నగేష్ ,కూతురు శేఖర్, ఆరీఫ్,రవి, నిరంజన్, ప్రతాప్,పుల్లయ్య,రవి శంకర్, శేఖర్, బూసి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జన నాయకుడు జీవన్ రెడ్డి

## - ఆదరించండి అభివృద్ధి చేస్తాం - మత రాజకీయాలు నమ్మద్దు - కార్యకర్తలకు అండగా వుంటాం: జువ్వాడి నర్సింగరావు

**సూర్య మల్లాపూర్**

నిత్యం జనం మద్యలో వుండి సమస్యలపై కొట్లాడే నాయకుడు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి భారీ మెజారిటీతో నిజామాబాద్ ఎంపిగా గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో కార్యకర్తలతో వివిధ అంశాలపై చర్చించారు. బిజెపి ఎంపి మత రాజకీయాలు తప్ప ఎక్కడ అభివృద్ధి పనులు చేయలేదు. బిజెపి, బిఆర్ఎస్ లవి బాండ్ పేపర్ రాజకీయాలు వాటికి విలువ లేకుండానే చేసారు. కేవలం కాంగ్రెస్ మాత్రమే ఇచ్చిన మాట తప్పని



ప్రభుత్వం అని అన్నారు. అనంతరం వేంపల్లి సర్పంచ్ జోగుల మమత రాజేష్, బిఆర్ఎస్ నాయ కులను ఘర్ వాపసీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీ సీని యర్ నాయకులు కలిసికట్టుగా విభేదాలు తలెత్త కుండా పని చేయాలని గ్రామాల్లో ప్రతీ ఇంటికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు తెలియజే యాలని జీవన్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్య పడ వద్దని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, జెఎన్ వెంకట్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, సెవాధల్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగారజ్, రఫీ, తెడ్డు ఆనంద్ సురక్ష, బొల్లం రఘు, సుమన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అల్లూరి సుమన్, మాజి సర్పంచ్ నల్ల బాపురెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్, ఆనంద్ గౌడ్, జెలేంధర్, నల్ల రాజేషం, మోహన్ రెడ్డి, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఎస్ పి నాయకులు

**సూర్య జమ్మికుంట**



బిఎస్పి పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పదవికి ఇటీవల రాజీనామా చేసిన వాసాల రామస్వామి తనుగుల ఎంపీటీసీ సభ్యురాలు వాసాల నిరోషా కాంగ్రెస్ పార్టీలో చేరారు ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో వాసాల రామస్వామి తో పాటు పార్టీకి రాజీనామా చేసిన జమ్మికుంట మండల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్ ,వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్ ,జిల్లా కార్యదర్శి పుల్లాల నరేష్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు మేకమళ్ళ వెంకటేష్ ,మండల ముఖ్య నాయకులు సమిండ్ల సురేందర్ ,లద్దునూరి మధు ,కాసుల పవన్, శనిగరపు కుమార్ , జెక్కె రాజేష్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరిని బల్మూరి వెంకట్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య - మానకొండూర్**

మానకొండూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 50



వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు కుటుంభ సమేతంగా కార్యక్రమానికి హాజరై వారి చిన్ననాటి గ్యపకాలను గుర్తుచేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను శాలువలతో ఘనంగా సన్మానించిన అనంతరం అందరూ కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులందరం కలుసుకొని 50 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. 15 సంవత్సరాల వయసులో విడిపోయి అన్ని బాధ్యతలు ముగించుకొని 65 సంవత్సరాల వయసులో మళ్లీ 50 మంది విద్యార్థినీ విద్యార్థులను కలుసుకున్న అపూర్వ సంఘటనతో పూర్వ స్నేహితులు కళ్ళల్లో ఆనందభాష్పాలు వారి వారి అనుభవాలను భావోద్వే గంతో పంచుకున్నారు పంచుకున్నారు.ఆనందంగా తమ తమ కష్టసుఖాలు స్నేహితులతో పాలుపంచుకున్నామని చెప్పారు.ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులు ప్రముఖ కవి రచయిత బుర్ర మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులు జయప్రకాష్ పూర్వ విద్యార్థులు గంప రాజేంద్ర ప్రసాద్, కొడిత్యాల మల్లేశం ,ఎం.నరేందర్ ఎం.రామయ్య, ఎన్, విజయలక్ష్మి రాణి, తదితరులు పాల్గొన్నారు

## మోదీని గద్దెదించేందుకు టేకేదార్లు,బీడీ కార్మికులు ఏకం కావాలి

### - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేంద్రంలో బీజేపీ మూడోసారి కాకుండా టేకేదారులు, ఏకం కావాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ బీడీ టేకేదారుల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమా వేశంలో పాల్గొని ప్రసంగించారు .ప్రభుత్వ అనుసరించిన విధానాలతో అన్నివర్గాలు ఇబ్బందులు పడ్డారన్నారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీలు, ముస్లిం మైనార్టీలకు,మహిళలకు రక్షణ కరువైందని, మణిపూర్ లో నిర్నిరోధంగా కొనసాగుతున్న మారణకాండలే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ , బీజేపీ పాలనలో అనుసరించిన విధానాలను బేరీజు వేస్తే ఈ విషయం తేటతెల్లమవుతుం దన్నారు. అందుకే ఈ సారి ఆకాశం బీజేపీ కాకుండా కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటేసి గెలిపించాలని కోరారు.కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ మార్క్ రాక్షస పాలనకు చరమ గీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు.తనను ఎంపీ గా గెలిపిస్తే కరీంనగర్ కు ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు చేయిస్తామన్నారు.బీడీ ఆకు కాంట్రాక్టర్ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ మండలాల నుంచి బీడీ టేకేదార్లు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో మన మెడికల్స్ ను ప్రారంభించిన బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని జ్యోతి నగర్ లో శివ టాకీస్ కాంప్లెక్స్ లో ఈరోజు మన మెడికల్స్ ను మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ నగర మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అజిత్ రావు తదితరులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యం బాగుంటేనే మనం ఎదైన సాధించవచ్చును అన్నారు.మెడికల్ ఫీల్డ్ ను కూడ ఒక సామాజిక కోణంతో చూడాల్సిన అవసరం ఉందని ఎందుకంటే కరోనా సమయంలో మెడికల్ షాపులలో సిబ్బంది ప్రాణాలకు తెగించి పని చేయడం ద్వారానే మనం ఎక్కువ నష్టాన్ని నివారించగలిగినామని ఇకముందు కూడ ప్రజలు తమ తమ ఆరోగ్యాల పట్ల వైద్యుల సూచనల మేరకు శ్రద్ధ చూపాలని ఈ ఎండాకాలంలో కూడ సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఈరోజు ప్రారంభం అయినటువంటి మన మెడికల్స్ మేనేజ్మెంట్కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంజపడుగు వరప్రసాద్, పొన్నం అనిల్ గౌడ్ లతోపాటు కార్పొరేటర్ గందె మాధవి మహేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ధర్మారం వెంకటస్వామి, నాయకులు గాండ్ల చంద్రశేఖర్, మేకల చంద్రశేఖర్ యాదవ్, కర్రె శ్రీనివాస్, శైలేంద్ర కొమరయ్య, ప్రదీప్, శ్రీధర్, రమేష్, సుశాంత్, శ్రీకాంత్ తదితరులు.

## పొన్నం చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు గందె కల్పన విశ్వేశ్వర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సమక్షంలో వారి చేతుల మీదుగా , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో ఈరోజు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు గందె కల్పన విశ్వేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో కవితక్క గారి బాటలో నడిచి తెలంగాణ జాగృతిలో కల్పన కీలక పాత్ర పోషించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా ,రాష్ట్ర నాయకురాలిగా వివిధ బాధ్యతల్లో సేవలు అందిస్తూ టిఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు, ప్రస్తుతం ఆ పార్టీలో మహిళా అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ , బడుగు బలహీన వర్గాలను మహిళలను ఏకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ,ఈ సందర్భంగా కల్పన తెలిపారు వీరితోపాటు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు , మాజీ కార్పొరేటర్ మాచర్ల ప్రసాద్ గౌడ్ రాచకొండ చక్రధర్ , రజనీకాంత్ తదితరులు వీరి వెంట ఉన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య మల్యాల**



మల్యాల మండల తక్కలపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 2003 - 2004 పదవ తరగతి విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అప్పటి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళన వేడుకలు జరుపుకున్నారు కుటుంబాలతో హాజరైన వారంతా తమ చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు

## బండి సంజయ్ చొరవతో ప్రారంభమైన రోడ్డు నిర్మాణ పనులు.

**సూర్య చిగురు మామిడి....**



నిలిచిపోయిన రోడ్డు పనులు బండి సంజయ్ చోరువతో ప్రారంభమైనట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. ఇందుర్తి నుండి గాగిరెడ్డిపల్లి, హుస్నాబాద్ వరకు 39 కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం అవుతుండగా బండి సంజయ్ ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించినట్లు రాంగోపాల్ రెడ్డి తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు జాప్యంతో సంబంధిత గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంగోపాల్ రెడ్డి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సంబంధిత ఏజెన్సీ వారితో మాట్లాడి తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆదివారం రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పైడిపెల్లి శ్రీనివాస్ గౌడ్,మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు గుల్ల రాజు, ఎన్నమ్ సంతోష్,గుల్ల వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి గుల్ల సాయి,బుర్ర రాము,కుంభం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఓటర్ స్లిప్పుల పంపిణీ

**సూర్య హుజురాబాద్**



రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నారు. ఈనెల 25 నుండి మే 8 వరకు ఓటర్ స్లిప్పులను ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాలని అధికారులు నిర్ణయించగా గత రెండు రోజులుగా పలువురు బిఎల్వోలు ఇంటింటికి తిరిగి స్లిప్పులను అందజేస్తున్నారు. ఎవరైనా స్లిప్పులు అందకపోతే సమీప బిఎల్వో ను సంప్రదించాలని జ్యోతి రాణి తెలిపారు.

## నారాయణ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏజిఎమ్ చైతన్య రావు,ఆర్.ఐ. సత్యం రావు,కోర్డినేటర్ శ్రావణి,రవళి, హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏటీఎం చైతన్య రావు ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ చేపట్టారు.తదానంతరం పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీమోల్, వైస్ ప్రిన్సిపాల్ సుమన,రజిత,అకాడమిక్ డీన్ మహేష్,ఏ.ఓ రాజేశం,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఆత్మీయ సమ్మేళనంతో మానసిక ప్రశాంతత

**- విశ్రాంత మండల విద్యాధికారి : నందగిరి రాజేందర్ శర్మ - శాత్రాజుపల్లి జడ్పీ హై స్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ విలీన గ్రామమైన శాత్రాజుపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 2006-2007 ఎస్సెస్సీ బ్యాచ్ ఆత్మీయ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్తమ్మ సభ అధ్యక్షత వహించి,ముందుగా పూర్వ విద్యార్థులందరూ వారి వారి చిన్ననాటి మధుర జ్ఞాపకాలు, అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత మండల విద్యాధికారి నందగిరి రాజేందర్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, చిన్ననాటి స్నేహితులను కలిస్తే మానసిక ప్రశాంతత కలుగుతుందని,పాత స్నేహితులను కలిస్తే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తాయని కాసేపు సరదాగా గడిపితే మానసిక ఆరోగ్యం చాలా మెరుగుపడుతుందని, విద్యార్థులు మంచి ప్రయోజకులుగా కావాలని వారు సూచించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు సూర్యనా రాయణ ,కిషన్, అరుణ, శ్రీనివాస్, ఆనందచారి, వెంకటరమణ,భాస్కర్, మంజుల, రాంప్రసాద్ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు మమత, ఆకాంక్ష, పద్మ, స్వప్న, గౌతమి, రజిత, శారద, ఆమని, నరేష్, సంతోష్, శివ, ప్రమోద్, కిషన్, శ్రవణ్,వెంకటేష్, పరశు రాములు ,బాబు, అంజాద్ ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సామల మల్లేశంకు ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ సామల మల్లేశం మృతి పట్ల ఏఐటియుసి, సిపిఐ నాయకులు సంతాపం వ్యక్తం చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ కామ్రేడ్ సామల మల్లేశం నిరుపేదల పక్షపాతని,బీడీ కార్మికుల పిఎఫ్ సమస్యలను,బి వై నగర్ లో నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం ఎన్నో పోరాటాలు చేసినటువంటి వ్యక్తి అని వారి మరణం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి వెంకటస్వామి,సిరిసిల్ల పట్టణ కార్యదర్శి పంతం రవి,ఏఐటిసి ఉపాధ్యక్షులు బీడీ సంఘం జిల్లా నాయకురాలు కెవి అనసూర్య,బీడీ సంఘం జగిత్యాల జిల్లా నాయకులు సుచారి రాములు, ఎండి ముక్రం శాంత,నల్ల చంద్రమౌళి,ఎలిగేటి రాజశేఖర్,మచ్చ అనసూయ,కోడం రమణ తదితరి నాయకులు పాల్గొన్నారు.

## కొదురుపాక లో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కి మద్దతుగా ఇంటిటీ ప్రచారం లో పాల్గొని ఓటు అభ్యర్థిస్తున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య , మండల నాయకులు డా, చెన్నాడి అమిత్ కుమార్ , మాజీ ఎంపీపీ సత్తినేని బాగ్యలత-మాధవ్ , మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోషమ్మ బోనాలు

**సూర్య బోయినపల్లి.**



బోయినపల్లి మండలం వర్ధవెల్లిలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు .గౌడ కులస్తుల కులదైవమైన ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి ఆదివారం పోచమ్మ బోనాలను నిర్వహించారు. మహిళలు ఉపవాసంతో ఇంటికో బోనం చొప్పున నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య శివశక్తుల పునకలా మధ్య బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య పోషమ్మ తల్లి ఆలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ ఎల్లమ్మ కళ్యాణోత్సవ భాగంగా మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని ఆదివారం పోచమ్మ బోనాలతో కార్యక్రమం మొదలై మంగళవారం ఎల్లమ్మ తల్లి బోనాలు బుధవారం ఎల్లమ్మ కళ్యాణం తో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు.

## బూత్ స్థాయి సమావేశానికి తరలిన మండల బి ఆర్ ఎస్ నాయకులు.

**సూర్య. ఇల్లంతకుంట.**

మానకొండూరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ బూత్ స్థాయి సమావేశానికి ఇల్లంతకుంట మండల పార్టీ, గ్రామశాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అల్లునూరు కు ఆదివారం భారీ సంఖ్య లో తరలివెళ్లారు. కరీంనగర్ ఎంపీ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి సమావేశాన్ని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ నేత్రుత్వలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అన్నీ గ్రామాల నుండీ తరలివెళ్లారు. ఈ సమావేశంలో జడ్ పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ప్యాక్స్ చైర్మన్లు అన్నాడి అనంత రెడ్డి, ఎంపిటిసిలు, నాయకులు వున్నారు

## ప్రమాదవశాత్తు బావి లో పడి మహిళ మృతి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామ శివారు వ్యవసాయ బావిలో పూడిక తీసే క్రేన్ ను నడిపే ఫాజుల్ నగర్ కి చెందిన దండుగుల మల్లవ్వ (70)అనే మహిళ క్రేన్ తో సహా బావిలో పడి మరణించింది.సదరు సంఘటన గురించి వేములవాడ రూరల్ ఎస్సై మారుతి వివరాలు వెల్లడిస్తూ ప్రతీ రోజు లాగే క్రేన్ ని నడిపే మల్లవ్వ ఆదివారం కూడా వట్టెంల శివారులో వ్యవసాయ బావి వద్ద తన కుమారుడు కొమురయ్య,కోడలు గంగమణి, మేడుదుల దేవయ్య లో కలిసి పూడిక తీత పని చేస్తుండగా క్రేన్ ఒక్కసారి గా ప్రమాద వశాత్తు బావిలో పడిపోయి క్రేన్ నడిపే మల్లవ్వ కు బలమైన గాయాలు కాగా అక్కడిక్కడే మరణించిందని మృతురాలు కొడుకు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై మారుతి వెల్లడించారు.

## అనారోగ్యంతో యువకుని మృతి

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన ఉయ్యాల భూమయ్య కుమారుడు అంజన్‌ఏ సన్నీ (31) గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. మృతునికి ఒక భార్య,ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.ఉయ్యాల అంజన్ మృతితో వేములవాడ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మృతుని కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన ఉయ్యాల (తడగొండ) భూమయ్య కుమారుడు "ఉయ్యాల అంజన్ కుమార్" (సన్నీ) (31)అనారోగ్యంతో మరణించగా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## నృత్య అధ్యాపకులకు ఘనంగా ఆత్మీయ సన్మానం

**- వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు : యెల్ల పోశెట్టి**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేముల వాడ పట్టణంలోని బద్ది పోచమ్మ ఆలయ వీధిలోని వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ,జిల్లా సాంస్కృతిక సమాఖ్య అధ్వర్యంలో ఆదివా రం రోజున ప్రపంచ నృత్య కళాదినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కళా రూపాలలో విశేష ప్రతిభ కనబరిచిన 20 మంది నృత్య అధ్యాపకులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి వెల్లడించారు.

## అనంతారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బొల్లం శ్రీనివాస్



**సూర్య.ఇల్లంతకుంట**

మండలంలోని అనంతారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బొల్లం శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి నియమించినట్లు ఆదివారం ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కు, పార్టీ మండల అధ్యక్షుడు భూంపల్లి రాఘవరెడ్డి కి, పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మచ్చ రాజేశం, బడుగు లింగం, చిట్టి వెంకట రాంరెడ్డి, వొళ్ళాల వెంకటేష్, బట్టి చంద్రమౌళి, చూక్కారెడ్డి,అశోక్, అదిమల్ల య్య, సుధాకర్, పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సమావేశానికి తరలిన మండల బి ఆర్ ఎస్ నాయకులు


**సూర్య. ఇల్లంతకుంట**

మానకొండూరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ బూత్ స్థాయి సమావేశానికి ఇల్లంతకుంట మండల పార్టీ, గ్రామశాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అల్లునూరు కు ఆదివారం భారీ సంఖ్య లో తరలివెళ్లారు. కరీంనగర్ ఎంపీ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి సమావేశాన్ని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ నేత్రుత్వలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అన్నీ గ్రామాల నుండీ తరలివెళ్లారు. ఈ సమావేశంలో జడ్ పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ప్యాక్స్ చైర్మన్లు అన్నాడి అనంత రెడ్డి, ఎంపిటిసిలు, నాయకులు వున్నారు.


## బీఆర్ఎస్ పార్టీ కి రాజీనామా సమర్పణ

**- ఆరేపల్లి మాజీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ : ఇటిక్యాల నవీన-రాజు**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండలంలోని ఆరేపల్లి గ్రామ మాజీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఇటిక్యాల నవీన -రాజు దంపతులు ఆదివారం వారి వ్యక్తిగత కారణాల వల్ల భారత రాష్ట్ర సమితి పార్టీకి పార్టీకి రాజీనామా చేస్తూ వారి రాజీనామా పత్రాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లాధ్యక్షులు తోట ఆగయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్నాళ్లుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమ సంపూర్ణ సహకారాన్ని అందించారని, నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# బి ఆర్ ఎస్ హయాంలో రెండెండ్లు కరోనాలో పోయినా అభివృద్ధి ఆగలేదు

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

బి అర్ ఎస్ హయాంలో ఒక్కసారి గెలిచి, రెండు ఎండ్లు కరోనాలో పోయినా అభివృద్ధి మాత్రం ఆగలేదని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల పట్టణంలోని వివేకానంద మిని స్టేడియం, ఎస్ కే ఎన్ ఆర్ కాలేజీ గ్రౌండ్,రోటరీ పార్క్, ధరూర్ క్యాంప్ లలో వాకర్ లను,వాకర్ అసోసియేషన్ సభ్యులను,యువకులను కలిసి ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ1000 కోట్ల తో జగిత్యాల పట్టణ అభివృద్ధి చేశాం అన్నారు. ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి 25 కోట్లు మంజూరు, మహిళ డిగ్రీ కళాశాల అభివృద్ధి



కోసం 5 కోట్లు నిదులు మంజూరు చెశామన్నారు. ఓపెన్ జిమ్, రన్నింగ్ ట్రాక్ సైతం ఏర్పాటు చేశాం, నేడు ఎంతో మందికి ఉపయోగంగా మారిందని తెలిపారు. జగిత్యాల నలు వైపులా పార్కుల అభివృద్ధి, 18 చోట్ల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు జరిగిందని వివరించారు. మెడికల్ కాలేజీ తో బీద మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగం అని అన్నారు.జగిత్యాల పట్టణం లో అన్ని ఆలయాలకు, మజీద్ ,చర్చి ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. డబల్ బెడ్ రూం ఇండ్లు జగిత్యాల కే తలమానికం అని, కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్,ఆసరా పెన్షన్,రైతు బందు,రైతు భీమ,ఆరోగ్య లక్ష్మి, ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో బి అర్ ఎస్ మ్యానీ ఫేస్టో ద్వారా నిరుపేదలకు అందరికీ లబ్ది చేకూరనుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల కరెంట్, కాంగ్రెస్ వస్తె కరెంట్ కట్ అయింది అని ప్రజలు అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,పట్టణ బి అర్ ఎస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్ లు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో బండి సంజయ్ ప్రచార సందడి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ఇంటింటికి తిరిగి తమకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. ఇంతేకాక టీ హెూటల్ వద్ద టీ తాగుతూ ప్రచారం నిర్వహించారు. విద్యార్థినిలతో షేక్ హ్యాండ్ ఇచ్చి తమకు ఓటెయ్యాలని అడిగారు. ప్రచార బడలిక తీర్చుకోవడానికి హెూటల్లో కార్యకర్తలతో మాట్లాడారు.





# హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసేందుకు బిజెపి కుట్ర

## - ఈ కుట్ర ను అడ్డుకోవాలంటే బిఆరెస్ ఎంపీలుండాలి -చొప్పదండి రోడ్డుషోలో బిఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్

**సూర్య, చొప్పదండి**

హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం గా చేసేందుకు మోడీ కుట్ర చేస్తున్నారని, దానిని అడ్డుకోవాలంటే పార్లమెంట్ లో బిఆరెస్ ఎంపీలు ఉండాలని బిఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ అన్నారు. చొప్పదండి లో ఆదివారం రోడ్డు షో నిర్వహించారు. కాంగ్రెస్ బోగస్ హామీలిచి గెలిచిందన్నారు. రైతులకు.రెండు లక్షలు రుణ మాఫీ, 500 బోనస్, రైతు బందు 15 వేల, రెండు లక్షల రుణమాఫీ, నెలకు 2500 ఇస్తా మని చెప్పారని ఎవరికైనా వచ్చిందా అని ప్రశ్నించారు.12 మంది ఎంపీ లను మాకు అప్ప జెబితే తెలంగాణ తెచ్చినట్లు ఏడాది లో కెసిఆర్ ను సిఎం గా తెచ్చుకుందామని అన్నారు.



మహిళలు.బస్ లలో ఇబ్బంది పడుతున్నరని, పాలు ఇచ్చే బర్రె ను కాదని దున్నపోతును తెచ్చుకున్నాం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎవరికి తెలియని డమ్మీ అభ్యర్థిని ని ఇక్కడ నిలబెట్టి ందన్నారు.పార్లమెంట్ లో గొంతును వినిపించే సత్తా బిఆరెస్ కే ఉందన్నారు.నదుల అనుసంధ్ధానికి బీజేపీ కుట్ర చేస్తున్నదన్నారు. బిఆరెస్ ఎంపీ లు అడ్డుకుంటారని తెలిపారు. బండి సంజయ్ కు జై శ్రీరామ్ తప్ప ఏమీ తెలియ దని విమర్శించారు.బీజేపీ సచిపోయినా శ్రీ రాముడికి ఏమీ కాదన్నారు.మనం అన్ని పండుగలు చేసుకుంటున్నాం అని బిజెపి వాళ్ళు మనకు ఏమి నేర్పే అవసరం లేదన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచింది మోడీఅని బండి కి ఎందుకు ఓట్లు వేయాలన్నారు. చదువుకున్న వ్యక్తి వినోద్ కుమార్ గెలిస్తే పార్లమెంట్ లో కరీంనగర్ గళం వినిపిస్తాడన్నారు. మరో సారి మోసపోకండి ఢిల్లీ లో గల్లి లో బిఆరెస్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఇంచార్జి భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలి.

## - కేకే మహేందర్ రెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఒకప్పుడు సిరిసిల్ల పట్టణం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని తిరిగి పూర్వ వైభవానికి ప్రతి కార్యకర్త అకుంఠిత దీక్షతో కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల నాయకుల విస్తృతస్థాయి సమావేశం ఈరోజు సిరిసిల్ల పద్మశాలి కళ్యాణ భవనంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెలిచాల రాజేందర్రావును భారీ మెజార్టీతో గెలిపించే దిశగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేదని కానీ ఇతర పార్టీల కబంధహస్తాల్లో నలిగిపోయిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేం దుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు.అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల పట్టణమే తన ఓటమికి కారణమైందని అన్నారు గత మూడు పర్యాయములు సిరిసిల్ల పట్టణం నుండి సరైన మెజార్టీ రాకపోవడం వల్లే తాను ఓడిపోయానని గుర్తు చేశారు.అలా పునరావృతం కాకుండా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు.కొత్త పాత అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి పోయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని కేకే మహేందర్రెడ్డి అన్నారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య, నాగుల సత్యనారాయణ గౌడ్,సంగీతం శ్రీనివాస్, ఆకునూరి బాలరాజు, వైద్య శివప్రసాద్, గోనె ఎల్లప్ప,కాముని వనిత,వెలుముల స్వరూప, మడుపు శ్రీదేవి,ఆడపు చంద్రకళ పాల్గొన్నారు.




# పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణ మహెూత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కేటీఆర్

**సూర్య తంగళ్లపల్లి**

సారంపల్లి గ్రామంలోని పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవానికి ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు తులా ఉమా,ఎంపీపీ పడిగల మానస రాజు,మండల అధ్యక్షులు గజాబింకర్ రాజన్న,ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్ ,నేరల్ల ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్,మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్,మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ లావణ్య ఆంజనేయులు, కోడి అంతయ్య,రవీందర్ బండిజగన్,ముదిరాజ్ సంఘం నాయకులు పరశురాములు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు

## - అడిషనల్ కలెక్టర్ రాంబాబు

**సూర్య జగిత్యాల**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను ఆయా శాఖల అధికారులు, సిబ్బంది,కమిటీ సభ్యుల సమన్వయంతో వేగవంతంకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ టి.రాంబాబు అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట, గోపాల్రావుపేట ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించి కొనుగోలు ప్రక్రియ ను పరిశీలించారు. తిప్పన్నపేట కేంద్రం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ ద్వారా 135, ప్యాక్స్,డి.సి.యం.ఎస్ ద్వారా 290, మెప్మా ద్వారా 1 మొత్తం 426 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు ఆరు లక్షల యాభై ఐదు వేల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు, మౌళిక సదుపాయాలు, ఆన్లైన్ లో డేటా నమోదు,రికార్డుల పరిశీలన తదితర అంశాలను రైతులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్రాల్లో ఎప్పటికప్పుడు తూకం అయిన వెంటనే టాబ్ లో ఒ.పి.య%శీ%.ఎస్ రైతు వారీగా నమోదు చేయాలని, దాని ద్వారా సెంటర్ లో కొనుగోళ్లు, స్టాక్, లారీల లోడింగ్, గన్ని సంచుల తదితర వివరాలు జిల్లా సివిల్ సప్లయ్ కార్యాలయంకి ఎప్పటికప్పుడు తెలిసే అవకాశం ఉంటుందని, ఇలా కొనుగోళ్ళు వేగవంతం చేయడం జరుగుతుందని అన్నారు. ఎండలు బాగా ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వారి వెంట ఫుడ్ ఇన్స్పెక్టర్ ఉమ మహేశ్వర్ రావు, ఏపియం వి.గంగాధర్, సి.సి.పి.గంగారాం, సిబ్బంది,రైతులు తదితరులు ఉన్నారు.

# రియాల్టర్ల చేతిలో తాటి ఈత వనం దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రియాల్టర్ల చేతిలో తాటి ఈత వనాలు ధ్వంసం అవుతున్నాయి.రగుడు శివారులో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాటి ఈత వనాల్ని ధ్వంసం చేసిన సంఘటన తెల్లవారుజామున వెలుగులోకి వచ్చింది.తాటి ఈత వనాలి ధ్వంసం చేసిన దుండగుల్ని శిక్షించాలని గీత కార్మికులు రోడ్డెక్కి నిరసనలు తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు రగుడు శివారులో సుమారు 50 ఈత తాటి చెట్లను రియాల్టర్లు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం ధ్వంసం చేశారు. రియాల్టర్లు ప్లాటింగ్ నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న సుమారు 50 గీతాలు రాత్రికి రాత్రే నీలమట్టం చేయగా ఆగ్రహించిన రగుడు గీత కార్మికులు రోటేక్కారు.ఏళ్ల బాటు ఉపాధి పొందుతున్న తమకు ఉపాధి లేకుండా రియాల్టర్లు చేస్తున్నారని తమకు న్యాయం చేయాలంటూ గీత కార్మికులు సిరిసిల్ల వేములవాడ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.సుమారు గంటపాటు నిరసన వ్యక్తం చేయడంతో దారి ఇరువైపులా వాహనాలు నిలిచి ట్రాఫిక్ అంతరయం ఏర్పడింది.ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు రగుడులో 100% అగ్నికి ఆహుతి అయ్యాయని ఆ సంఘటన మర్చిపోక ముందే ఈరోజు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ వనాల్ని ఒక్కొక్కటిగా ధ్వంసం చేస్తున్నారని తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రగుడు శివారులో సుమారు 50 ఈత తాటి వనాల్ని ధ్వంసం చేశారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అపూర్వం..... అలనాటి జ్ఞాపకాలు

**- తన్మయంలో పూర్వ విద్యార్థులు**

**సూర్య, హుజురాబాద్**

పాతిక సంవత్సరాల క్రితం తాము చదువుకున్న ఉపాధ్యాయులతో, తోటి విద్యార్థిని, విద్యార్థులతో కలుసుకోవడం.... మాట్లాడడం... అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం అ"పూర్వ "విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు తన్మయంలో మునిగారు. తమ చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ తాము ఆడుకున్న స్నేహితుల ముచ్చట్లు.. తిట్టుకున్న సంగతులు, ఉపాధ్యాయులతో మెదిలిన సంఘటనలు, భావాలు, అనుభవాలు అన్ని నెమరు వేసుకున్నారు. వివరాల్లోకెళ్తే... ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో 1998 - 99 విద్యా సంవత్సరంలో శిశుమందిర్ లో పదవ తరగతి చదువుకున్న పిల్లలు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తమకు విద్యాభ్యాసాలు నేర్పిన, మంచి బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తుంచుకొని తీసుకొని వచ్చి వారికి శాలువాలతో ఘన సన్మానం నిర్వహించారు. వారి మార్గదర్శకంలో వెళ్లడం వల్లనే భవిష్యత్తులో తాము ఉన్నత స్థాయికి వెళ్ళామని పలువురు విద్యార్థులు వివరించారు. చదువుకునే సమయంలో తమకు రానీ సబ్జెక్టులను తిట్టి.. కొట్టి... భయపెట్టి.... బుదరకించి తమకు చదువు నేర్పిన ఉపాధ్యా యుల గురించి వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు ఎప్పుడు పిల్లల ప్రగతి కోసమే, భవిష్యత్తులో బాగుపడడం కోసమే కాటిన్యతలోనే కారుణ్యం చూపుతారని, అది పిల్లలు అర్థం చేసుకుంటే వారి భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. ప్రస్తుతం తాము ఎక్కడెక్కడ పని చేస్తున్నాము... ఏమేమి ఉద్యోగాలు చేస్తున్నాము... పలువురు విద్యార్థిని, విద్యార్థులు వివరించారు. మీరు చదువుకునే సమయంలో చెప్పిన మంచి విషయాలు మా పిల్లలకు కూడా చెప్పి వారిని బాగుపడే విధంగా తీర్చిదిద్దుతామని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడడమే కాకుండా పాటలు పాడి అందరినీ ఆనందింపజేశారు.



**- ఆనాటి జ్ఞాపకాలు మధురం... - పిట్టల శ్రీనివాస్**

25 సంవత్సరాల క్రితం తాము చదువుకున్న పాఠశాల విద్యార్థులతో ఇప్పుడు మాట్లాడడం, వాటిని తిరిగి గుర్తు చేసుకోవడం మధురమని పూర్వ విద్యార్థి పిట్టల శ్రీనివాస్ అన్నారు.

**- భవిష్యత్తుకు బాటలు.... - సతీష్...**

చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులు నేర్పిన మంచి విషయాలే మా భవిష్యత్తుకు బాటలు వేశాయని కాళ్ల సతీష్ అన్నారు.

**- అపూర్వ ఘట్టం.. - పాల కిరణ్....**

25 సంవత్సరాల క్రితం పాఠశాలలో తమతో చదువుకున్న పిల్లలతో తిరిగి ఒక చోట సమావేశం అయి నాటి మాటలు మాట్లాడుకోవడం అపురూప ఘట్టం అని పాల కిరణ్ అన్నారు.

**- అవగాహన పెంచుకున్నాం.... - సంతోష్....**

చిన్ననాటి చదువుకున్న సమయంలో తెలిసి, తెలియక ఎన్నో సంఘటనలు జరిగాయని, ఇప్పుడు వాటిపై అవగాహన పెంచుకున్నామని భూసారపు సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్లెపు సుధాకర్ రావు, ఆగయ్య, శ్రీకాంత్, సదానందం, శోభ, హుస్సేన్, విద్యార్థులు భరత్, పిట్టల శ్రీనివాస్, ప్రదీప్, సతీష్, జైపాల్, సృజన, రవి, కిరణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ

**- బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ నీ భారీ మెజారిటీతో గెలిపించాలి - బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, వీణవంక**

ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిన కాంగ్రె స్ పార్టీ.... అవి అమలు చేయకుండా మోసం చేస్తుందని, అందుకే మోసాల కు బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ అని, మరోసారి కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం తన స్వగ్రామం వీణవంక మండలం నర్సింగాపూర్ లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం గత పదేళ్ల లో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం విజన్ తో పనిచేసిందని, అందుకే దేశ ప్రజలంతా బిజెపి ప్రభుత్వం పై పూర్తి విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని, ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ కేంద్రంలో ఏర్పడనుందన్నారు. 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ కు ఎలాంటి విజన్ లేనిపాలన కొనసాగించిందని, దేశాన్ని అన్ని రంగాల్లో వెనక్కి తీసుకపోయే పాలన చేసిందన్నారు. దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడానికి బిజెపి మోడీ ప్రభుత్వం ముందుకు సాగుతుంద న్నారు. బిఆర్ఎస్ అవినీతి, అక్రమాల పై నోరు మెదుపని పొన్నం ప్రభాకర్... బిజెపిపై, బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేయడమే పనిగా పెట్టుకున్నారని, బిఆర్ఎస్ తో పొన్నం కు ఉన్న బంధం ఏంటో ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జీ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కోమల్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్, గణేష్, వీరారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# సీపీఐ సీనియర్ నేత సామల మల్లేశం అకాల మరణం సీపీఐకి,కార్మిక లోకానికి తీరని లోటు

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత, క్రమశిక్షణ కు మారుపేరుగా నిలిచిన సీపీఐ సీనియర్ నాయకులు,కార్మిక ఉద్యమ నేత సామల మల్లేశం అకాల మరణం సీపీఐకి,కార్మిక లోకానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.సిరిసిల్ల పట్టణానికి చెందిన సీపీఐ,ఏఐటీయుసి సీనియర్ నాయకులు సామల మల్లేశం ఆదివారం ఉదయం మృతి చెందారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సిరిసిల్ల నియోజకవర్గంలో సీపీఐ నిర్మాణములో నాడు చెన్నమనేని రాజేశ్వర్ రావు తో కలిసి పనిచేసాడని,ఆ ప్రాంతంలో అనేక కార్మిక సంఘాలను నెలకొల్ప కార్మిక నాయకుడిగా కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి మల్లేశం అని,ఉమ్మడి జిల్లాలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఏఐటీయుసి జిల్లా జిల్లా అధ్యక్షులు గా పనిచేశారని,సిరిసిల్ల ప్రాంతంలో అనేక గ్రామాల్లో సీపీఐ పార్టీని నెలకొల్పిన గొప్ప నాయకుడని,సిరిసిల్ల పట్టణంలో బద్దం ఎల్లారెడ్డి పేరు న ఒక కాలనీ ఏర్పాటు చేసి అక్కడ అనేక మంది పేదలకు ఇండ్లు నిర్మించి పంపిణీ చేసిన మహనీయుడని ,నీతి,నిజాయితీ, క్రమశిక్షణ కు మారుపేరు గా నిలిచాడని,కార్మికుల హక్కుల కోసం,కనీస వేతనాల పెంపు కోసం అనేక కార్మికోద్యమాలు నిర్వహించి కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అలాంటి గొప్ప కమ్యూనిస్టు ఉద్యమ నేత అకాల మరణం సీపీఐ తీరని లోటని,ఆయన ఆశయాలను,లక్ష్యాలను నేటి తరం సీపీఐ శ్రేణులు నెరవేర్చాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళ్ళర్పించనట్లు అవుతుందని ఆయన మృతి పట్ల సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి పక్షాన తీవ్ర సంతాపం ప్రకటిస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు మర్రి వెంకటస్వామి తెలిపారు.

# బండపల్లిలో చలివేంద్రం ప్రారంభం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం బండ పల్లి గ్రామంలో ఇదే గ్రామా నికి చెందిన కుమ్మరి దయా కర్ (రత్నాకర్) అనే యువకుడు చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. వేసవిలో బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం. గ్రామ ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు రత్నాకర్ తెలిపారు. ఎండాకాలం ముగిసేంతవరకు చలివేంద్రాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటకం చంద్రయ్య. మహేష్, కుమ్మర స్వామి, లక్ష్మారెడ్డి, లచ్చిరెడ్డి, కుమ్మరి సుగుణాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జునరాజేందర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



లోకసభ ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ నియోజక వర్గం లోని కరీంనగర్ కార్పొరేషన్ లో వివిధ డివిజన్ల ఇంచార్జ్ బాధ్యతలను మాజీ కార్పొరే టర్ మల్లికార్జున రాజేందర్ స్వీకరించారు. కార్పొరేషన్ లోని ఐదవ జోన్ లోని 14,15,16 ,37,38,55 డివిజన్లో బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రాజేందర్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకు బూతు స్థాయి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను డివిజన్లలో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి ఓటు వేయించి గెలిపించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. వెలిచాల రాజేందర్ రావు ఎంపీగా గెలిస్తే కరీంనగర్ నగరానికి ఎక్కువ నిధులు తెస్తారని అలాగే కరీంనగర్ నగరంలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం కట్టిస్తారని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 55 వ డివిజన్ అధ్యక్షులు గడమల్ల శ్రీనివాస్ , శ్రీకాంత్, శరత్చంద్ర , కొట్టే ప్రభాకర్ , ఆది శ్రీనివాస్ , గంధ మల్ల శ్రీనివాస్ గౌడ్ , రంగు సాయి , రంగు చెన్నయ్య గౌడ్ , మేకల నరసయ్య , మునుగంటి అనిల్ , ఉయ్యాల వంశీకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కేటిఆర్‌తో కృష్ణదేవ్ రావు కరచాలనం

**- అపూర్వ కలయికపై నియోజకవర్గంలో ఆసక్తికర చర్చ**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఆది వారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు ను రుద్రవరం సింగిల్విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవ్ రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా కరచాలనం (షేక్ హ్యాండ్) చేసి పలకరించారు. ఈ దృశ్యాన్ని వీక్షించిన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మం డలం నిజా మాబాద్ గ్రామానికి చెందిన వంగపల్లి ఐలయ్య ఇటీవల అనారో గ్యంతో మృతి చెంద, బాధిత కుటుంబాన్ని శాలివా హన కుమ్మరి మండల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వంగపెల్లి పర్శరాములు 50 కేజీల బియ్యాన్ని అందించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వంగపల్లి శ్రీనివాస్, దేవరాజ్, శోభన్ ,ఇద్దగిరి రవి భిక్కనూరి భూమలింగం,యూత్ అధ్యక్షుడు వంగపల్లి రాము, నరసయ్య మనోహర్, మధు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకుడు సామల మల్లేశం ఘన నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

కార్మికుల పోరాటం ఎక్కడ ఉంటుందో ఆయన గళం అక్కడ ఉంటుంది. వేల మందికి హక్కుల తో రావాల్సిన వేతనాలు ఇప్పించిన చరిత్ర ఆయనది. అర్థ శతాబ్దం పాటు ఉద్యమాల్లో ఉవ్వేత్తులు ఎగిసిపడిన కెరటం సామల మల్లేశం నేడు ఇక లేడు అన్న వార్తను జీర్ణించుకోలేక పోతున్నారు .ఉద్యమ కెరటం నేటి తెల్లవారుజామున హస్తమిం చింది. బద్దం ఎల్లారెడ్డి నగర్ జండా చౌరస్తా గుర్తుకొస్తే చాలు ఎన్నో జ్ఞాపకాలు గుర్తొస్తుం టాయి. 1982 అనంతరం వామపక్ష రాజకీ యాలను చేత పట్టుకుని సిరిసిల్లలో తన ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించారు సామల మల్లేశం. భాహుష ఈ తరానికి గుర్తుండకపోవచ్చు. బి.వై నగర్ ఏర్పాటు లో ఒక తరమంతా ఎకతాటిపై నిలబడి పోరాడిన రోజులవి.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అప్పట్లో శాసనస భ్యులు చెన్నమనేని రాజేశ్వరరావు,కర్రోళ్ల నరసయ్య, సిపిఐఎం నాయకులుగా ఉన్న అమృతలాల్ శుక్ల, వలస కార్మికులకు, నాయకులు తౌటు కనకయ్య, తుమ్మ లక్ష్మీనారాయణతో పాటు పలువురు నాయకులు ప్రజల పక్షాన నిలబడి సిరిసిల్ల రాయిన్ చెరువులో పేదల కోసం జరిపిన భూ పోరాటం గుర్తు చేసుకోవాల్సి ఉంది.పోరాటం చివరలో సామల మల్లేశం సిరిసిల్ల రాజకీయాల్లో వచ్చారు.సిపిఐ కార్యాలయం కార్మిక భవన్ నుంచి అనేక పోరాటాలకు రూపకల్పన చేశారు.లాల్ బహుట చేనేత కార్మిక సంఘం నిర్మాణం చేయడంలో కీలకంగా పనిచేశారు. మహారాష్ట్ర అహ్మదాబాద్ లో కార్మికుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించిన సామల మల్లేశం తన అనుభవాలను సిరిసిల్లలో కార్మిక పోరాటాలు అన్వయిస్తూ అనేక గుణపాఠాలను అందించారు. చేతి మగ్గాలు నుంచి మరమగ్గాల దాకా పరిణామం చెందిన సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలు అనేక కూలీ పోరాటాలకు ఆయన నేతృత్వం వహించారు.సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులుగా సుదీర్ఘకాలం పనిచేసిన సామల మల్లేశం ఎన్నో చారిత్రక అనుభవాలను ఇతరానికి అందించి పోయారు. సమస్యలు పరిష్కారం కోసం మొదలైన పోరా టాల్లో ముందు వరుసలో ఉండే సామల మల్లేశం అనేక సంక్షోభ కాలాల్లో కార్మికుల పక్షాన నిలబడ్డారు.ఎన్నెన్నో పోరాటాలు నిర్వహించారు. 1990 అనంతరం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర అటు పోటుగు గురైన సందర్భంలో కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని ఉమ్మడి కార్యాచరణతో ఆయన కార్మిక వర్గాన్ని నిర్మాణంలోకి తీసుకురావడం యాది తీసుకోవాల్సి ఉంది. సిరిసిల్లలో నాలుగు దశాబ్దాల కాలమంతా సామల మల్లేశం వస్త్ర పరిశ్రమలో కార్మికులతో కలిసి పనిచేసిన ఆచరణ స్మరణీయమే.ఉమ్మడి రాష్ట్రంలో మొదలై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దాకా జరిగిన పరిణామాలు సిరిసిల్ల నేత కార్మికులకు చేరగని చేదు జ్ఞాపకాలనే మిగిల్చింది అనేది చారిత్రక వాస్తవం. సరిగ్గా మళ్లీ ఇప్పుడు నేత కార్మికుల చుట్టూ రాజకీయ పార్టీల విష వలయం కమ్ముకున్న పరిస్థితులు.సరిగ్గా ఈ సమయంలోనే కామ్రేడ్ సామల మల్లేశం అమరుడు కావడం కార్మికోద్యమాలకు తీరని లోటే.రాజకీయాల్లో విలువలు కనుమరుగుతున్న రోజుల్లో నమ్మిన విలువల కోసం కడదాకా నిలబడ్డ సామల మల్లేశం అందరికీ ఆప్తుడయ్యాడు.నేటి తెల్లవారు జామున సామల మల్లేశం అనారోగ్యంతో మృత్యు వాత పడ్డాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేశ ంకు ఘన నివాళులర్పించారు.ఆయన వార్తవ దేహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళు లర్పించారు.కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, చొప్పదండి ప్రకాష్,నాగుల సత్యనారాయణ గౌడ్,వైద్య శివప్రసాద్,గడ్డం నరసయ్య,కాముని వనిత లు సామల మల్లేశంకు ఘన నివాళు లర్పించారు. 40 సంవత్సరాలుగా పీడిత ప్రజల కోసం పనిచేసి అమరుడైన కామ్రేడ్ సామల మల్లేశంకు సిపిఐ నాయకులు ఘన నివాళు లర్పించారు. ఆయన పార్థవదేహంపై ఎర్ర జెండాను కప్పి నివాళులర్పించారు.సిపిఐ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి,సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ జిల్లా కార్యవర్గ పంతం రవి, సభ్యులు కడారి రాముల,అజ్జ వేణు,సోమ నాగరాజు లు ఘన నివాళు లర్పించారు. మరోవైపు పట్టణ బిజెపి శాఖ నాయకులు సామల మల్లేశంకు నివాళు లర్పించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడకు రవీందర్,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్,మల్లేశంకు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సామల మల్లేశం మృతి పట్ల ఘన నివాళులర్పించారు.ఆయన పార్థవదేహానికి పూలమాల సమర్పించి ఆయనతో ఉన్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నివాళు లర్పించిన వారిలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిద్దం చక్రపాణి,జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, గూడూరి ప్రవీణ్ లు ఉన్నారు. ఉద్యమ నాయకుడు సామల మల్లేశంకు సిఐటియు హనుమంత కార్మిక సంఘాల నేతలు ఘన నివాళు లర్పించారు ఆయన మృతదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. సిరిసిల్ల కార్మిక క్షేత్రానికి ఆయన చేసిన పోరాటాన్ని మూసం రమేష్,పంతం రవి,కోడం రమణలు గుర్తు చేశారు.





# ఏఐటీయూసీ కార్యకర్తలకు కార్మిక చట్టాలపై శిక్షణా తరగతులు

**సూర్య-గోదావరిఖని:**

కార్మిక చట్టాలు, సంక్షేమం, సంస్థ మనుగడ కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కార్యకర్తలు కార్మిక చట్టాలపై తర్ఫీదు పొందేందుకు ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతులను సింగరేణి వ్యాప్తంగా నిర్వహిం చడం జరుగుతుందని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో ప్రారంభమైన శిక్షణా తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తర్వాత కార్మికుల సమస్యలపై పోరాడేందుకు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని ఉద్దేశంతో వారికి చట్టాలపై పూర్తి అవగాహన తీసుకువచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న యువ కార్మికులకు కార్మిక సంఘం అంటే ఏంటి, కార్మిక చట్టాలు, కార్మిక సంక్షేమ పథకాల అమలు, సంస్థ మనుగడ కోసం వారికి తర్ఫీదు నివ్వా లనే లక్ష్యంతో శిక్షణా తరగతు లను నిపుణుల బోధనలతో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్మిక హక్కుల సాధన, సాధించు కున్న హక్కుల అమలు చేసే విధానం లో యాజమాన్యం తో ఎలా వ్యవహరించాలి అనే అంశాలను శిక్షణా తరగతుల్లో కార్యకర్తలకు వివరించడం జరుగు తుందని చెప్పుకొచ్చారు. సమాజ పరిణామ క్రమం-మార్క్సిస్టు మూల సూత్రాలు అనే అంశంపై ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, మేడే విశిష్టత -కార్మక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్లు నాయకత్వ లక్షణాలు, కార్మిక చట్టాలు, కోడ్ లు-నష్టాలు అనే అంశాన్ని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహా రావు, సింగరేణి లో హక్కుల సాధన, పోరాటాలు, యూనియన్ గురించి యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, రిటైర్డ్ కార్మికులకు బెనిఫిట్స్, మైన్స్ రూల్స్, స్టాండింగ్ ఆర్డర్స్ అనే అంశంపై సింగరేణి రిటైర్డ్ డిజిఎం డి.శ్యాంసుందర్ రెడ్డి, ఆరోగ్య సమస్యలు నివారణ పై డాక్టర్ సుమన్ బోధించారు. ఇట్టి శిక్షణా తరగతులకు యాస శ్రీనివాస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా, సందేశాన్ని ఇచ్చిన వారిలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి ఎల్లా, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, బోగ సతీష్ బాబు తదితరులు ఉన్నారు.



# పెద్దమ్మ, పెద్దిరాజుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి

**సూర్య తంగళ్ళపల్లి**

సారంపల్లి గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో మునిగల అంజయ్య సమక్షంలో నిర్వహించిన పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవం లో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ సభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో పాటు జడ్పీటీసీ సభ్యులు పుర్మాని మంజుల లింగారెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోర రాజు, రాజన్న సిరిసిల్ల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు), సిరిసిల్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చుక్క శేఖర్, నగరం సత్యనారాయణ రెడ్డి, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, కటకం రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# మేడే ను కార్మికులు విజయవంతం చేయాలి

**సూర్య బోయినపల్లి**

బోయిన్పల్లి మండల కేంద్రంలో హమాలి సంఘం కార్మికుల ఆధ్వర్యంలో మేడే కరపత్రాన్ని ఆవిష్కరణ చేయడం జరిగింది. మే డే రోజున, మేడే జెండా ఆవిష్కరణ విజయవంతం చేయాలని బోయిన్పల్లి మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో జెండా ఎగురవేయాలని, జెండా ఎగురవేసిన అనంతరం అన్ని రంగాల కార్మికులు మండల కేంద్రానికి వచ్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా సిఐటియు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురిజాలా శ్రీధర్, హమాలి సంఘం అధ్యక్షులు రాజనర్సు, మిగతా హమాలి కార్మికులు నరసయ్య, భూమయ్య, పిట్టల జీవన్, గండి రాజమల్లు, గంగిపల్లి శంకరయ్య, బోయిన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# అన్నం పారవేయడం వద్దు-పంచి పెట్టడమే ముద్దు

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నిత్యం అన్నదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే..! ఆదివారం సాయంత్రం వేళల్లో కూడా 100 మంది అన్నార్థులకు రాజన్న ఆలయం వద్ద అన్నదానం చేయడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ "అన్నం పారవేయడం వద్దు-పంచి పెట్టడమే ముద్దు" నినాదంతో ఎవరి ఇంట్లో గానీ ఏదైనా ఫంక్షన్లలో గానీ ఆహార పదార్థాలు మిగిలితే ఎలా అని చింతించకుండా "మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు" 9246939388 వారి నంబరుకు సంప్రదించి సమాచారం అందిస్తే అట్టి మిగిలిన ఆహారపదార్థాలు ట్రస్టు ద్వారా అన్నార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని,ఆదివారం కస్తూరి సుధ మనుమని జన్మదినోత్సవ కార్యక్రమంలో మిగిలిన ఆహార పదార్థాలు తీసుకొని వెళ్లి 100 మంది పేదలకు, అన్నార్థులకు, యాచకులకు సాయంత్రం వేళల్లో రాజన్న ఆలయం వద్ద పంపిణీ చేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్,పాత సంతోష్,నంది సాయికుమార్, గుమ్మడి కుమార్,కోల మారుతి, కస్తూరి అరుణ్,ప్రతాప నటరాజు,పసూల శ్రీనివాస్, తదితర ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మంకు రాజన్న వర్ధంతి

**- మంకు రాజన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం లో విద్యా సంస్కర్త, ఎల్లారెడ్డి పేట్ మండల విద్యాధికారి మంకు రాజ య్య వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిసి సంక్షేమ సం ఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు మంకు రాజయ్య విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమానికి నాంది పలికిన చరిత్ర మంకు రాజయ్య కే దక్కుతున్నదన్నారు, అనగారిన అట్టడుగు ప్రజల చైతన్యానికి, వారి అభివృద్ధికీ మంకు రాజయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు. మంకు రాజయ్య లేని లోటు పూడ్చలేనిది అని అయన జ్ఞాపకార్థం త్వరలో మంకు రాజయ్య చారిటేబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.దశాబ్ద కాలం పాటు ఆయన చేసిన సేవకు గాను ఎల్లారెడ్డి పేట్ మండల వనరుల కేంద్రానికి మంకు రాజయ్య పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో టి యస్ టి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకావత్ శర్మన్ నాయక్, నాయకులు తిరుపతి, గంగారాం, మధు, శిరీష, రవి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల హామీల కాంగ్రెస్ వద్దు మాట తప్పని బిజెపికే ఓటు

**- ఇంటింటా ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు**

**సూర్య జూలపల్లి**

బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాసును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్రమోదీని మరోసారి ప్రధానమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాసును గెలిపించి ప్రధానమంత్రికి కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి



మోసం చేసి జిమ్మిక్కులతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని బిజెపి నాయకులు ప్రజలకు అలాగే పార్లమెంట్ పరిధిలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలో నాన్న, పెదనాన్న ఎమ్మెల్యేలుగా ఉన్న కుమారుడు ఎంపీ కావాలట కుటుంబ పాలనను పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని దేశం కోసం ధర్మం కోసం పోరాటం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడానికి మరోసారి ప్రజలు బీజేపీకి ఓటువేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్,గుడిపాటి సంతోష్ రెడ్డి,గడ్డం మల్లారెడ్డి,భూసారపు రవీందర్,కోదూరి రాజేశ్వర్, మల్లెత్తుల ఆంజనేయులు,ఆవుల రాజు,నల్ల గంగారెడ్డి,వెంసాని కొమురయ్య, కొమ్మ ఐలయ్య, నగునూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల1998- 1999 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు గ్రామ పాఠశాలలో ఆదివారం రోజు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల, భావోద్వేగాల నడుమ నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. సరిగ్గా 25 సంవత్సరాల తర్వాత వారంతా ఒకే వేదికపై కలవడంతో నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషాలను పంచుకున్నారు. విద్యార్థి దశలో జరిగిన మరువలేని, మరుపురాని పాత జ్ఞాపకాలు, చిలిపి చేష్టలు తో పాటు ఒకరినొకరు యోగక్షేమాలను తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పిడి మైసయ్య, స్వర్ణలత ,పుష్పలీల లను ఆహ్వానించి, ఘనంగా శాలువాలతో సన్మానించి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఒకే చోట కలిసిన వారంతా ఆటపాటలతో మధుర క్షణాలను మొబైల్ ఫోన్లలో బంధించారు. కార్యక్రమంలో మద్దెల శ్రీనివాస్ ,ఉప్పు రమేష్, తోట తిరుపతి, రవి, బోయిని కుమార్, యాస%శీ% నరేష్, తూడి సదయ్య, శ్రీనివాస్ ,బొమ్మ కంటి శ్రీను ,ఉప్పు మహేందర్ తోట కొమురయ్య, తుంగాని రాము ,రాజేందర్, దురిశెట్టి శ్రీను ,శ్రీదేవి ,తిరుమల, రజిత రెడ్డి ,శైలజ , తుంగాని పద్మ ,రమ ,సుజాత ,స్వరూప,వనజా రెడ్డి, మద్రి రాధా, రేణుక, కొల్లూరి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**సూర్య మంథని**

పెద్ద పల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి ఒక ప్రకటనలో పిలుపుని చ్చారు. నియోజకవర్గ సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన కుటుంబంగా వెంకటస్వామి కాక కుటుంబం వారి సేవలు నియోజకవర్గానికి ఎంతో అవసరమని, యువ నాయకుడు విద్యా వంతుడు వంశీ ఇప్పటికీ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు, విశాఖ ట్రస్టు ద్వారా అందజేస్తూ ప్రజల బాధల్లో, కష్టాల్లో కాక కుటుంబం ఈ నియోజకవర్గానికి సేవ చేయాలన్న తలంపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముందుకు వచ్చిన వంశీకృష్ణను బీసీ వర్గాలు సంపూర్ణంగా మద్దతు ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోటి కార్ కిషన్ జి విజ్ఞప్తి చేశారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ ప్రజల ఆశీస్సులు పొంది, 3లక్షల మెజార్టీతో వంశీకృష్ణ గెలుస్తారని కిషన్ జి ఆశాభావం వ్యక్తం చేశారు. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు మాచిడి రవితేజ గౌడ్, మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ముత్తారం మండల అధ్యక్షులు కుమార స్వామి, రామగిరి మండల అధ్యక్షులు బండారి సదానందం, కమాన్పూర్ మండల అధ్యక్షులు గుంజపడుగు రవి, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ యాదవ్, జిల్లా కార్యదర్శి సురేష్ , సెంటనరీ కాలనీ రవికుమార్ లు ఉన్నారు.

## వైభవంగా చల ప్రతిష్ట మహోత్సవం

**సూర్య-కోరుట్ల**

పట్టణంలోని సాయిరాం పుర కాలనీలోని భక్తఆం జనేయ స్వామి దేవాల యం లో సీతా రామచ ంద్ర, పంచముఖ ఆంజ నేయ స్వామి ఉత్సవ విగ్రహాల చల ప్రతిష్ట మహోత్సవం ఆదివారం నాడు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ ఆధ్వర్యంలో వైభవంగా జరిపారు . ఈ కార్యక్రమం లో భాగంగా పుణ్యాహవాచనం, గౌరి, గణపతి పూజ, సర్వతో భద్ర మండల, యోగిని, వాస్తు, నవగ్రహ, కలష స్థాపన మరియు జల, పుష్ప, దాన్య, శయ్యాధి వాసలు అదేవిదంగా స్థాపిత దేవతా హెూమాలు,సీతా రాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవాలయ కమీటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ కమీటీ సభ్యులు దురిశెట్టి సత్య నారాయణ, ప్రశాంత్, కిరణ్ కంచె కుమార స్వామి, విలాసాగర్ రవి, పెడిమల్ల రాజు, నడిగడ్డ రాజు, మనోహర చారీ, రాజేంద్ర ప్రసాద్, ప్రభు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## చర్చిల్లో ఎమ్మెల్యే ప్రార్థనలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని మిషన్ కౌంపౌండ్ సి ఏస్ ఐ వెస్లీ చర్చ్ లో ఆదివారం ప్రార్థనల్లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాంపౌండ్ లో మిషనరీలు ద్వారా సేవలందించిన వారిని గుర్తు చేసుకున్నారు. వారితో తన కుటుంబానికి ఉన్న అను బంధాన్ని వివరించారు. ఇటీవల తన తండ్రి సీనియర్ న్యాయవాది హనుమంతరావు మృతి చెందగా, వారి కోసం ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన ధరూర్ క్యాంపు క్రిస్ట్ చర్చ్, గోవింద్ పల్లి ఏసురక్తం చర్చి, టి ఆర్ నగర్ చర్చి లలో యేసు ప్రభువును దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారి వెంట మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపురెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు కూతురు రాజేష్ ,కోలగాని ప్రేమలత సత్యం, వొద్ది శ్రీలత రామ్మోహన్ రావు, కుసరీ అనిల్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, నాయకులు బాలే శంకర్, మహేష్ ,విద్యాసాగర్,గిరి,శరత్ రావు,నగేష్ ,కూతురు శేఖర్, ఆరీఫ్,రవి, నిరంజన్, ప్రతాప్,పుల్లయ్య,రవి శంకర్, శేఖర్, బూసి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కళా కారులు అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కును వినియోగించు కోవాలని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని, సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. కళాకారులు జనగామ రాజనర్సు,కోండ్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్,సలెంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, జిన్న రమ, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

**-బిజెపి రాష్ట్ర నాయకురాలు బల్మూరి వనిత**

**సూర్య-గోదావరిఖని**

దేశం, రాష్ట్రంలోనే కాకుండా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో బిజెపికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఓర్వలేక.. అక్కసుతో రిజర్వేషన్లు రద్దు చేస్తామని కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకురాలు బల్మూరి వనిత అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో బిజెపి అభ్యర్థి శ్రీనివాస్ గోమాసే గెలుపు కోసం ఆయన సతీమణి గీత నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వనిత పాల్గొని మాట్లాడారు. రిజర్వేషన్ల మార్పు అనేది ఎట్టి పరిస్థితుల్లో జరగదని కేవలం బిజెపిని బదనాం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం కావాలంటే మళ్లీ కేంద్రంలో మోడీ ప్రధాని కావాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా మార్చాలనే లక్ష్యంతో పాటు చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యత, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక చేయూత నిచ్చేందుకు బిజెపి పార్టీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేసి శ్రీనివాస్ గోమాసే ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఇంకా ఈ ప్రచార కార్యక్రమం బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య, మండల ఇంచార్జ్ మోకిరి రాజు, మండల అధ్యక్షుడు రమేష్, స్వరూప, ప్రసన్న, బండారు లక్ష్మి, కమల తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలలో పట్టుబడిన 92 లక్షల 46 వేలకు పైగా విడుదల.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 6 లక్షల 62 వేల 92 రూపాయ లను జప్తు చేసి, వీటిలో 92 లక్షల 46 వేల 402 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం తెలిపారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 9 లక్షల 85 వేల 850 రూపాయలు సీజ్ చేయడం జరిగిందని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 6 లక్షల 81 వేల 830 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 3 లక్షల 8 వేల 990రూపాయలు విడుదల చేశామని అన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 10 లక్షల 5 వేల 500 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి పూర్తి స్థాయిలో సీజ్ చేసిన సొమ్ము విడుదల చేశామని, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 66 వేల 710 రూపాయలు నగదు, 28 వేల 600 రూపాయల విలువ గల 80 చీరలు సీజ్ చేయగా, సరైన ఆధారాలు పరిశీలించి 25 లక్షల 9 వేల 710 రూపాయలు, 80 చీరలను విడుదల చేశామని తెలిపారు. చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 లక్షల 49 వేల 200 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 37 లక్షల 45 వేల 272 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 11 లక్షల 27 వేల 730 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలు పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగా సీజ్ చేసిన నగదు కోటి 6 లక్షల 62 వేల 92 రూపాయలలో సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 92 లక్షల 46 వేల 402 రూపాయలను విడుదల చేసినట్లు, సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 14 లక్షల 15 వేల 690 రూపాయలు విడుదల చేయలేదని ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

## మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

**- జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్**

**సూర్య జగిత్యాల**

మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 21 , 22 వార్డులలో పార్లమెంట్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డి కి మద్దతు గా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ ని 10 లక్షల వరకు పెంపుగాని, ఉచిత విద్యుత్ బిల్లులు కానీ, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేసిందన్నారు. అదేవిధంగా పార్లమెం టు ఎన్నికల తర్వాత పేదలకు ఇల్లు నిర్మించుకోవ డానికి ఆరు లక్షల రూపాయలు అందిస్తామని, మహాలక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామన్నారు.